E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 19-09-2025 (వారం) శుక్రవారం

హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




21 నుంచి దసరా సెలవులు » 3లో



# కుండపోత వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం

**జలమయమైన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్–మహావీర్ ఆస్పత్రి రహదారి**

**ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడి ప్రతాపం**

**సాయంత్రం 4 తర్వాత భారీ వర్షం**

**హైదరాబాద్‌లో భారీ ట్రాఫిక్‌జామ్.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు**

ఈకబురు, హైదరాబాద్: భాగ్యనగరంలో ఒకేరోజు మిశ్రమ వాతావరణం కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడు ప్రతాపం చూపగా.... ఆ తర్వాత ఒకేసారి ఆకాశం మేఘావృతమై వరుణ దేవుడు విశ్వరూపం ప్రదర్శించాడు. భారీ వర్షానికి హైదరాబాద్ అతలాకుతలమైంది. గురువారం గంటన్నర పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర జీవనం కకావికలమైంది. ఆకాశానికి చిల్లు పడినట్లు వర్షం పడింది. అత్యధికంగా పాతబస్తీ బహదూర్‌పురాలోని జూపార్క్ వద్ద 8.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ప్రధాన రహదారులు చెరువులను తలపించగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. బస్తీల్లోని నివాసాల్లో వరద నీరు వచ్చి చేరింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సాయంత్రం వేళ విద్యాసంస్థలు వదలడంతో విద్యార్థులు, డ్యూటీలు ముగించుకొని ఇంటి దారి పట్టిన ఉద్యోగులు ట్రాఫిక్‌లో గంటల కొద్దీ నరక యాతన పడ్డారు. వరద ఉధృతికి రోడ్లపై అడుగు పెడితే కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిలిపిన ఆటోలు, ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకొని పోయాయి. జీహెచ్‌ఎంసీ, జలమండలి, పోలీసు, హైడ్రా బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

**నాలుగు దిక్కులా చక్ర బంధం**

భారీ వర్షానికి హైదరాబాద్ నలు దిక్కులా చక్రబంధంగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. నాంపల్లి నుంచి మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి మియాపూర్, సచివాలయం నుంచి ట్యాంక్‌బండ్, బేగంపేట నుంచి సికింద్రాబాద్, మెహిదీపట్నం నుంచి రాయదుర్గం, చాంద్రాయణ గుట్ట నుంచి మలక్‌పేట, ఎల్‌బీనగర్ నుంచి ఉప్పల్ తదితర మార్గాల్లో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయింది. గంటల కొద్దీ వాహనదా

తరువాయి 2లో

# పోలీస్ శాఖలో 12,452 ఉద్యోగ ఖాళీలు

తరువాయి 2లో

- పోలీస్ శాఖలో 12,452 ఉద్యోగ ఖాళీలు
- అత్యధికంగా 8,442 సివిల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు
- 3,271 ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు.. సివిల్ ఎస్సై కేటగిరీలో 677 ఖాళీలు
- జాబ్ క్యాలెండర్‌లో పొందుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు




# దసరాకు 7,754 ప్రత్యేక బస్సులు

తరువాయి 2లో

- బతుకమ్మ సందర్భంగా ఈ నెల 20 నుంచే ప్రారంభం
- అక్టోబర్ 2 వరకు హైదరాబాద్ నుంచి స్పెషల్ సర్వీసులు
- ప్రజలను క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తాం: ఆర్టీసీ ఎండీ సజ్జనార్



ఈకబురు, హైదరాబాద్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) చర్యలు చేపట్టింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 7,754 స్పెషల్ బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. వీటిలో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనుంది. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 27 నుంచే చాలామంది సొంతూళ్లకు వెళ్లే అవకాశం ఉండటంతో ఆర్టీసీ ఈ ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రత్యేక బస్సులను హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్‌తోపాటు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఉప్పల్ బస్టాండ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి నడిపిస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు ఈ బస్సులు నడుపుతోంది.

దసరా స్పెషల్ బస్సుల్లో ధరల సవరణ..: దసరా స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం టికెట్ ధరలను సవరించనున్నారు. తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు ఈ సవరణ ఉంటుంది. ఈ నెల 20 నుంచి 30 వరకు, అక్టోబర్ 1, 5, 6 తేదీల్లో నడిపే స్పెషల్ బస్సుల్లోనే సవరణ చార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు.

## నీరజ్‌కు ఈసారి నిరాశే

» 6లో



## కల్కి' ప్రాజెక్ట్ నుంచి దీపిక ఔట్.. అసలు సమస్య అదేనా?

» 5లో



## హిండెన్‌బర్గ్ ఆరోపణలు..గౌతమ్ అదానీకి సెబీ క్లీన్‌చిట్

» 4లో



# ఓట్ల దొంగలకు ఈసీ అండ



- సాఫ్ట్‌వేర్, తప్పుడు దరఖాస్తులతో ఓట్ల తొలగింపు
- ఓట్ల చోరులను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆగ్రహం
- త్వరలో బాంబు పేలుస్తానని వెల్లడి

తరువాయి 3లో

# 21న వెయ్యి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం

**28న ఎల్బీ స్టేడియంలో 10వేల మందితో కార్యక్రమం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

తరువాయి 2లో



## కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

» 3లో





## ఢిల్లీకి సీఎం రేవంత్

» 3లో



## ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించడం సాధ్యం కాదు

» 3లో

# పార్టీ తప్పులే శత్రువుకు ఆయుధాలయ్యాయి

తరువాయి 2లో

- మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు లేఖ?
- పరిస్థితులను అర్థం చేసుకోవడంలో పార్టీ విఫలమైంది
- భవిష్యత్తులో సరైన మార్గంలో ముందుకు వెళ్లాలి
- చైనా పంథా, రష్యా పంథా అనే పిడివాద ఆచరణకు స్వస్తి చెప్పాలి
- భారతదేశ స్థల, కాల పరిస్థితులకు తగిన పంథా అనుసరించాలి
- తాత్కాలికంగా సాయుధ పోరాట విరమణను ప్రజలు అర్థం చేసుకోవాలి



ఈకబురు, హైదరాబాద్: 'మావోయిస్టు పార్టీ అనుసరించిన అతివాద, దుందుడుకువాద చర్యలన్నీ ఎక్కడికక్కడే అంతిమంగా శత్రువుకు ఉపయోగపడే ఆయుధాలయ్యాయి. వాటి ద్వారా శత్రువు దండకారణ్యం మినహా మిగతా ప్రాంతాలలో తక్కువ కాలంలోనే ఉద్యమాలను దెబ్బ తీయడంతో పాటు మమ్మల్ని బలపడకుండా చేయగలిగాడు. చాలా కాలం క్రితమే బలహీనతలు ముందుకు వచ్చినప్పటికీ సకాలంలో వాటిని అర్థం చేసుకోలేకపోయాం. సరిదిద్దుకోలేకపోయాం. నిలకడైన, బలమైన సంఘటిత విప్లవోద్యమాన్ని నిర్మించలేకపోయాం. ఇప్పటికైనా పంథా మార్చుకోవాలి. అందుకు వీలుగా, తాత్కాలికంగా చేస్తున్న సాయుధ పోరాట విరమణను ప్రజలు అర్థం చేసుకోవాలి..'అని మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోను పేరిట విడుదలైన ఒక లేఖ పేర్కొంది. తమ తప్పులకు బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పుకుంటున్నట్టు అందులో పేర్కొన్నారు. ఈ ఆరు పేజీల లేఖ గురువారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే సాధారణంగా మావోయిస్టులు విడుదల చేసే లేఖ మాదిరి ఇది లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. సరైన మార్గంలో ముందుకు వెళదాం గత 20 మాసాలకు పైగా భారత దోపిడీ పాలకవర్గాలు కొనసాగిస్తున్న చుట్టుముట్టి మట్టుబెట్టే దాడులను మనమంతా అసమాన త్యాగాలతో ఎదుర్కొంటున్నాం. ఈ దాడులలో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు సహా వందలాది మంది కామ్రేడ్లు, విప్లవ ప్రజా సంఘాలు, ప్రజా మిలీషియా, జనతన సర్కార్ల కార్యకర్తలను, విప్లవ ప్రజలనూ కోల్పోయాం. విప్లవోద్యమం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తున్న అమర వీరులందరికీ పేరు పేరునా విప్లవ జోహార్లు అర్పిద్దాం. వారి ఆశయాల సాధనకై భవిష్యత్తులో సరైన మార్గంలో ముందుకు పోదాం.



## ఒకేసారి 404 కేసుల విచారణా?

**»ఆర్బిట్రేషన్ కమిషన్ తీరును తప్పుబట్టిన హైకోర్టు**

» 2లో

మొదటి పేజీ తరువాయి

# కుండపోత వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం



ధాన రహదారులు చెరువులను తలపించగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. బస్తీల్లోని నివాసాల్లో వరద నీరు వచ్చి చేరింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సాయంత్రం వేళ విద్యాసంస్థలు వదలడంతో విద్యార్థులు, డ్యూటీలు ముగించుకొని ఇంటి దారి పట్టిన ఉద్యోగులు ట్రాఫిక్‌లో గంటల కొద్దీ నరక యాతన పడ్డారు. వరద ఉధృతికి రోడ్లపై అడుగు పెడితే కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిలిపిన ఆటోలు, ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకొని పోయాయి. జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీసు, హైడ్రా బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

నాలుగు దిక్కులా చక్ర బంధం

భారీ వర్షానికి హైదరాబాద్ నలుదిక్కులా చక్రబంధంగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. నాంపల్లి నుంచి మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి మియాపూర్, సచివాలయం నుంచి ట్యాంక్‌బండ్, బేగంపేట నుంచి సికింద్రాబాద్, మెహిదీపట్నం నుంచి రాయదుర్గం, చాంద్రాయణ గుట్ట నుంచి మలక్‌పేట, ఎల్‌బీ నగర్ నుంచి ఉప్పల్ తదితర మార్గాల్లో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయింది. గంటల కొద్దీ వాహనదారులు నరకయాతన పడ్డారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం

మూడు రోజుల్లో పడాల్సిన వర్షం 30 నిమిషాల్లోనే కుంభవృష్టిగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావద్దని చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్న ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.


# కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం



ఈకబురు, కృత్రిమ మేధ (ఏఐ)లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో యూఎంవో డిజైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'యూఎక్స్ఇండియా 25' పేరిట ఏర్పాటు చేసిన మూడు రోజుల సదస్సును ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజైన్ అనేది కేవలం అందానికి కాకుండా సామాజిక మార్పునకు ఆయుధం కావాలని అభిప్రాయపడ్డారు. నగరాన్ని ప్రపంచ డిజైన్ క్యాపిటల్‌గా మార్చడానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఏదైనా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే విజయవంతం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సులభంగా ఉపయోగించుకునేలా ప్రాంతీయ భాషల్లోనూ యాప్‌లను రూపొందించాలని సూచించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నగరాన్ని గ్లోబల్ డిజైన్ హబ్‌గా మార్చాలనే సంకల్పంతో త్వరలోనే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డిజైన్'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ లాంటి సంస్థల ద్వారా తెలంగాణను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ ఇన్నోవేషన్ హబ్'లో డిజైనింగ్‌కు పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. యూజర్ ఫ్రెండ్లీగా ఉన్నప్పుడే యాప్ లేదా వెబ్‌సైట్ మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఏఐ లాంటి సాంకేతికతలతో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా చూడాలని సూచించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే అంకుర సంస్థలను సర్కారు ప్రోత్సహిస్తుందని తెలిపారు. యూఎంవో డిజైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కళాధర్ బాపు, సదస్సు కో ఛైర్ రోహన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఒకేసారి 404 కేసుల విచారణా?



ఈ-కబురు, హైదరాబాద్: ఒకేసారి 404 కేసులు ఎలా విచారణ చేస్తారని.. ఏఏ కేసులు విచారణ చేస్తున్నారో తెలియజేయాలి కదా అని సమాచార హక్కు కమిషన్ తీరును హైకోర్టు తప్పుబట్టింది. పజా సంబంధాల అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు తగిన సమాచారం ఇవ్వకపోవడంతో శ్యామ్ అనే వ్యక్తి రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెకండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఇలా 404 కేసులు వేశారు. వీటిలో వాదనలు సమర్పించేందుకు రావాలంటూ శ్యామ్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇన్ని కేసుల విచారణ ఒకే రోజు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ అతను హైకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కమిషన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 17 వేల కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించేందుకు కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ఎక్కువ అప్పీళ్లు వేసిన పిటిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఒకేసారి ఇన్ని కేసుల్లో పిటిషనర్ ఎలా వాదనలు వినిపిస్తారని ప్రశ్నించారు. నోటీసులను కొట్టివేస్తూ.. పూర్తి వివరాలతో మరోసారి జారీ చేయాలని కమిషన్‌ను ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# పోలీస్ శాఖలో 12,452 ఉద్యోగ ఖాళీలువేడుకలు




ఈ-కబురు, హైదరాబాద్: ఉద్యోగ ఖాళీలపై ప్రభుత్వం దృష్టి సారించింది. శాఖల వారీగా వివరాలను సేకరిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు శాఖ ప్రభుత్వానికి ఖాళీల వివరాలను సమర్పించింది. దీని పరిధిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (నేరుగా నియామకాలు) పద్ధతిలో మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారి సంఖ్య, ఖాళీల వివరాలను తెలియజేసింది. ప్రస్తుతం రాష్ట్ర పోలీసు విభాగం పరిధిలో వివిధ కేటగిరీల్లో 12,452 ఉద్యోగ ఖాళీలున్నాయి. ఇందులో అత్యధికంగా పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) కేటగిరీలో 8,442 పోస్టులు ఉండగా, పోలీస్ కానిస్టేబుల్ (ఏఆర్) కేటగిరీలో 3,271 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సబ్ ఇన్‌స్పెక్టర్ సివిల్ కేటగిరీలో 677, ఏఆర్ కేటగిరీలో 40, టీజీఎస్పీ కేటగిరీలో 22 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖకు నివేదించింది.

అన్ని శాఖల సమాచారం రావాలి

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో కేడర్‌ల వారీగా మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీలు, డిప్యుటేషన్, సెలవులపై వెళ్లిన ఉద్యోగులు.. ఇలా వివిధ కోణాల్లో సమగ్ర సమీక్ష కోసం ప్రత్యేకంగా మాజీ సీఎస్ శాంతికుమారి నేతృత్వంలో సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది. ప్రధానంగా పని భారానికి తగినట్లుగా పోస్టులున్నాయా? లేనట్లైతే డిమాండ్ ఏ విధంగా ఉంది? అనే అంశాల ప్రాతిపదికన నిశిత పరిశీలన చేస్తోంది.

ఇందుకు సంబంధించి ప్రభుత్వ శాఖలు స్పష్టమైన సమాచారాన్ని కమిటీకి అందించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అన్ని విభాగాధిపతులకు ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేశారు. ఈ సమీక్షలు పూర్తయి కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత ఆయా ఖాళీలతో జాబ్ క్యాలెండర్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆ తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే రాష్ట్ర పోలీసు శాఖకు సంబంధించి ఉద్యోగ ఖాళీల లెక్కలు తేలగా మిగిలిన శాఖల సమాచారం అందాల్సి ఉంది.

# ప్లాట్ రాసిస్తేనే పని!

## వెలుగులోకి డిస్కం అధికారి అంబేద్కర్ అవినీతి లీలలు

ఈకబురు,సంగారెడ్డి: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అరెస్టు చేసిన డిస్కం అధికారి అంబేద్కర్ అవినీతి లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. 2013 నుంచి 2017 వరకు నాలుగేళ్లపాటు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏడీఈగా విధులు నిర్వహించిన సమయంలో ఆయన అక్రమాల చిట్టాను విద్యుత్తు శాఖ అధికారులతో పాటు బాధితులు విప్పుతున్నారు. ఈ ప్రాంతంలో జోరుగా సాగిన స్థిరాస్తి దందాను అవకాశంగా మలుచుకుని... అందినంతా దండుకున్నారని చెబుతున్నారు. స్థిరాస్తి వెంచర్లలో విద్యుత్తు స్తంభాలు వేసేందుకు, ఇతరత్రా సౌకర్యాలు సమకూర్చేందుకు నిర్వాహకుల ముందు అనేక డిమాండ్లు ఉంచేవారు. ప్రతి వెంచర్‌లో ఈశాన్యం ప్లాట్‌ను తన బినామీ పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తేనే విద్యుత్తు పనులు పూర్తిచేసేవారని, మరో ప్లాట్‌ను సగం ధరకే విక్రయించాలని షరతు విధించి మరీ పని పూర్తిచేసేవారని ఆరోపణలున్నాయి.

పరారీలో బినామీలు: పటాన్‌చెరు ప్రాంతంలో పనిచేసిన సమయంలో ఏర్పడిన సంబంధాలతో సంగారెడ్డి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, తెల్లాపూర్, రాంచంద్రాపూర్‌లలో ఏడీఈ అంబేద్కర్ ఆరుగురు బినామీలను ఏర్పాటు చేసుకుని వారి పేరిట పలు ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం. అతడి అరెస్టుతో బినామీలు టూర్‌ల పేరిట రహస్య ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలుస్తోంది. ఏడీఈ ఇంట్లో, బినామీల వద్ద దొరికిన నగదు కొసరు మాత్రమేనని సంగారెడ్డి జిల్లా విద్యుత్తు శాఖలోని ఓ సీనియర్ అధికారి 'ఈనాడు'కు తెలిపారు. బినామీలతో విద్యుత్తు సంస్థలో పనులు చేయించడంతోపాటు స్థిరాస్తి వ్యాపారులకు తోడ్పాటు అందిస్తూ భారీగా ఆస్తులు కూడబెట్టారని అధికారులు చెబుతున్నారు. బీరంగూడలో ఓ బినామీ పేరిట ఉన్న ప్లాట్లను రూ.8 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది.



# పార్టీ తప్పులే శత్రువుకు ఆయుధాలయ్యాయి

కొత్త వెలుగులు నింపినా..

ఐదు దశాబ్దాలకు పైగా పోరాటాలు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులను, ఆశలను నింపాయి. ముఖ్యంగా మహిళలు తమ సమరశీల పోరాటాల ద్వారా పితృస్వామ్యంపై సాధించిన విజయాలు వారి జీవితాలలో పెను మార్పులకు దారి తీసి మహిళా విముక్తికి పునాదులు వేసి బలోపేతం చేశాయి. అయితే పార్టీ సాధిస్తున్న విజయాలు ఎంత గొప్పవో, చేస్తున్న తప్పులూ అంతకన్నా తీవ్రమైనవి కావడంతో, దేశంలోని ఏ ప్రాంతంలోనూ సాపేక్షికంగా నిలకడైన, బలమైన సంఘటిత విప్లవోద్యమాన్ని నిర్మించలేకపోయామన్నది ఒక చేదు వాస్తవం.

ప్రపంచంలో, దేశంలో మారుతున్న సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడంలో పార్టీ తొలినుంచి చాలా వెనుకబడుతూ వస్తోంది. శత్రువు బలాన్ని, విప్లవ శక్తుల బలాన్ని సరిగా అంచనా వేసుకొని తగిన ఎత్తుగడలతో విప్లవోద్యమాన్ని నిర్మించడంలోనూ తప్పులు చేస్తూ వస్తోంది.

మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుంటూ దెబ్బతిన్న ప్రాంతాలలో తిరిగి విప్లవోద్యమాన్ని నిర్మించడంలో ఇప్పటివరకూ పార్టీ జయప్రదం కాలేదు. ప్రజల ఆపార సానుభూతి ఉన్నా ఎట్టకేలకు ఒంటరిగానే మిగిలిపోతున్నాం. ఓటమికి శత్రువు గొప్పతనం కన్నా మా బలహీనతలు, తప్పులే ప్రధానమైనవని ఒప్పుకుంటున్నాం.

విప్లవోద్యమ నిర్మాణానికే విరమణ

ప్రజలు, కేడర్ల అసమాన త్యాగాల నుంచైనా మేం సకాలంలో గుణపాఠాలు తెలుసుకోని ఫలితంగా, దేశ పీడిత ప్రజలను తీవ్ర నిరాశ నిస్పృహల్లోకి, అవిశ్వాసం, ఆందోళనలోకి నెట్టాం. ఇలాంటి పరిస్థితుల్లో తిరిగి విప్లవోద్యమాన్ని నిర్మించడానికి తాత్కాలికంగా సాయుధ పోరాట విరమణ తప్పదని తేలిపోయింది. ఇప్పటికైనా దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా అంటూ, సాయుధ పోరాటం అంటూ, పరిస్థితుల్లోని మార్పులతో, స్థల, కాలాలతో నిమిత్తం లేకుండా, చైనా పంథా, రష్యా పంథా అనే పిడివాద ఆచరణకు స్వస్తి చెప్పాలి. భారతదేశ స్థల, కాల పరిస్థితులకు తగిన పంథాలో భారత విప్లవాన్ని జయప్రదం చేయడానికి పూనుకోవడమే పార్టీ ముందు మిగిలిన ఏకైక కర్తవ్యం. ఇందుకు వీలుగా మేం తాత్కాలికంగా సాయుధ పోరాట విరమణ చేయడాన్ని ప్రజలు సహృదయంతో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ నిర్ణయం తీసుకోకపోతే రక్తసిక్తం అవుతున్న అడవులను శాంతి వనాలుగా మార్చలేం. మిగిలిన విప్లవ శక్తులనైనా కాపాడుకోలేం. జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణలు చెప్పుకుంటున్నాం.



# దసరాకు 7,754 ప్రత్యేక బస్సులు

దసరా స్పెషల్ బస్సుల్లో ధరల సవరణ..: దసరా స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం టికెట్ ధరలను సవరించనున్నారు. తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు ఈ సవరణ ఉంటుంది. ఈ నెల 20 నుంచి 30 వరకు, అక్టోబర్ 1, 5, 6 తేదీల్లో నడిపే స్పెషల్ బస్సుల్లోనే సవరణ చార్జీలు అమల్లో ఉంటాయి. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు.

ప్రయాణికులకు సకల సౌకర్యాలు

'బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈసారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, తాగునీరు తదితర వసతులతోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేశాం. ప్రతి రద్దీ ప్రాంతంలో పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు'అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బందులు పడొద్దని సూచించారు. టీజీఎస్ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని తెలిపారు. ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ అధికారిక వెబ్‌సైట్ ఓజటట్టఛిbuట. జీn లో చేసుకోవాలని సూచించారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని తెలిపారు.



# 21 నుంచి దసరా సెలవులు



ఈ-కబురు, హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ప్ర భుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది. జూనియర్ కా లేజీలకు ఈనెల 28 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ఉంటాయి. దసరా సెలవు ల్లో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో ఎలాంటి తరగతులు నిర్వహించవద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దసరా సెలవుల్లో అవసరమైన పునఃశ్చరణకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని విద్యాశాఖ సూచించింది. ప్రతీ విద్యార్థికి కొంత హోం వర్క్ ఇవ్వాలని స్పష్టం చేసింది.

# మోదీ స్నేహితుడే.. అయినా




రష్యా యుద్ధాన్ని ఆపడానికే భారత్‌పై సుంకాలు : ట్రంప్

లండన్: భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనలో ఉన్న ఆయన గురువారం చెకర్స్‌లో ప్రధాని స్టార్మర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉక్రెయిన్‌పై పుతిన్ యుద్ధాన్ని ఆపలేకపోవడం తనను బాగా నిరాశ పరిచిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సన్నిహిత స్నేహితుడే అయినా రష్యా నుంచి చమురును కొనడంవల్ల అధిక సుంకాలను విధించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. 'సుంకాలవల్ల చమురును రష్యా నుంచి భారత్ తీసుకోకపోతే ధరలు దిగి వస్తాయి. అప్పుడు పుతిన్ చేతులెత్తేస్తారు. ఆయనకు మరో మార్గం ఉండదు' అని పేర్కొన్నారు. 'మాకు భారత్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని మీకు తెలుసు. ప్రధాని మోదీ నాకు బాగా దగ్గరనీ తెలుసు. ఇటీవలే ఆయనకు ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పా. మాకు మంచి సంబంధాలున్నాయి. అయినా వారిపై సుంకాలను విధించా' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

మొదటి పేజీ తరువాయి

# ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించడం సాధ్యం కాదు

రాహుల్ ఆరోపణలు నిరాధారం: ఈసీ

ఈ-కబురు, :ఓట్ల చోరీ జరుగుతోందని, ఓట్ల దొంగలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కాపాడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఖండించింది. అందులో ఏమాత్రం వాస్తవం లేదని, రాహుల్ నిరాధార ఆరోపణలు చేశారని తేల్చిచెప్పింది. ఆన్‌లైన్‌లో ఓట్లను తొలగించడం సాధ్యం కాదని పేర్కొంది. ఎవరి ఓటునైనా తొలగించాలనుకుంటే వారి వాదన తప్పనిసరిగా వింటామని వెల్లడించింది.

సంప్రదించి అభిప్రాయం తెలుసుకోకుండా ఓటును తొలగించే ప్రసక్తే లేదని స్పష్టంచేసింది. సామాన్య ప్రజలు ఆన్‌లైన్‌లో తమ ఓటును తొలగించుకోలేరని వివరణ ఇచ్చింది. రాహుల్ చెబుతున్నదాంట్లో నిజం లేదని తెలియజేసింది. 2023లో కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకు కొందరు ప్రయత్నాలు చేసినప్పటికీ అవి సఫలం కాలేదని పేర్కొంది. దీనిపై తాము దర్యాప్తు చేస్తున్నట్లు వివరించింది.

అలంద్‌లో 2018లో బీజేపీ, 2023లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు గుర్తుచేసింది. అక్కడ ఓట్ల తొలగింపునకు జరిగిన ప్రయత్నాలకు సంబంధించి తమ వద్ద ఉన్న సమాచారాన్ని 2023 సెప్టెంబర్ 6న పోలీసులకు ఇచ్చామని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఓట్లు తొలగించాలంటూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా 24 మాత్రమే అసలైనవని, 5,994 తప్పడు దరఖాస్తులేనని తేలినట్లు తెలిపింది. తప్పడు దరఖాస్తులను తిరస్కరించామని, ఓట్లను తొలగించలేదని పేర్కొంది.




# దిల్లీకి సీఎం రేవంత్



నేడు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు

ఈ-కబురు, హైదరాబాద్: ట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం దిల్లీలో పలు కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇందుకోసం గురువారం సాయంత్రమే ఆయన దిల్లీకి చేరుకున్నారు. ఓ హోటల్‌లో పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం వరుస సమావేశాల్లో పాల్గొననున్నారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ పార్ట్‌నర్ స్టేట్ లాంజ్‌లో పీఏఎఫ్ఐ ఆధ్వర్యంలో న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి. మర్ఫీతో ద్వైపాక్షిక సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఉదయం 11:30 గంటలకు 12వ వార్షిక ఫోరంలో 500 మంది ప్రతినిధులను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు అమెజాన్, కార్ల్‌స్‌బర్గ్, గోద్రెజ్, ఉబెర్ వంటి బహుళ జాతి సంస్థల ప్రతినిధులతో రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చిస్తారు. అనంతరం వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు, సీఈఓ బోర్గే బ్రెండేతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య అవకాశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# గాజా.. ఓ రియల్ ఎస్టేట్ 'బొనాంజా': ఇజ్రాయెల్ మంత్రి



ఇజ్రాయెల్ దాడులతో గాజా అతలాకుతలమైంది. ఇప్పటికే వేల నిర్మాణాలు నేలమట్టం కావడంతో శిథిలాల దిబ్బగా మారింది. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ఆర్థికశాఖ మంత్రి బెజాలెల్ స్మోట్రిచ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గాజా ప్రాంతం ఓ రియల్ ఎస్టేట్ 'బొనాంజా' కావొచ్చని పేర్కొన్నారు. యుద్ధం అనంతరం దాన్ని ఎలా విభజించాలనే దానిపై ఇప్పటికే అమెరికాతో చర్చలు ప్రారంభించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టేబుల్‌పై ఓ వ్యాపార ప్రణాళిక ఉందన్నారు.

''గాజాలో కూల్చివేతల దశను పూర్తి చేశాం. ఏదైనా పట్టణ పునరుద్ధరణలో కూల్చివేత అనేది మొదటి దశ అవుతుంది. ఇప్పుడు దీన్ని నిర్మించాలి. యుద్ధంలో ఇజ్రాయెల్ , అమెరికా పెద్దమొత్తంలో ఖర్చు చేశాయి. ఈ నేపథ్యంలో గాజాలో భూవిక్రయాల ద్వారా వచ్చే లాభాలను ఇరుదేశాలు పంచుకోవాల్సి ఉంటుంది'' అని టెల్ అవీవ్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో స్మోట్రిచ్ వ్యాఖ్యానించారు. అంతకుముందు మరో మంత్రి ఇతామర్ బెన్‌జివిర్ సైతం ఈ తరహా వ్యాఖ్యలే చేశారు. ఇజ్రాయెల్ ఆపరేషన్ ముగిసిన తర్వాత గాజాలో తమ పోలీసుల కోసం అద్భుతమైన నగరాన్ని నిర్మించాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు.ట్రంప్ సైతం గతంలో గాజాను అతిపెద్ద రియల్ ఎస్టేట్ సైట్‌గా పేర్కొన్న విషయం తెలిసిందే. పాలస్తీనీయులు పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రదేశానికి వెళ్లి స్థిరపడితే.. దాన్ని స్వాధీనం చేసుకుని, అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన ఓ ఏఐ వీడియోనూ విడుదల చేశారు. మరోవైపు, హమాస్ మాత్రం ఈ ప్రతిపాదనలను తీవ్రంగా తప్పుపట్టింది. కొనుగోలు చేసి.. అమ్మడానికి గాజా స్థిరాస్తి కాదని, పాలస్తీనాలో విడదీయలేని భాగమని తెలిపింది. ఇస్లామిక్ దేశాల సహకార సంస్థ (ఓఐసీ) సభ్యదేశాలు ట్రంప్ ప్లాన్‌ను తిరస్కరించాయి.

# ఆవు కడుపులో 90 కిలోల ప్లాస్టిక్



ఈ-కబురు, కోదాడ, : ఐదు నెలల సూడి ఆవు కడుపులో నుంచి దాదాపు 90 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఐదు గంటల పాటు ఆపరేషన్ చేసి తొలగించారు సూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల వైద్యుడు పెంటయ్య. కోదాడ పట్టణంలోని ఓ రైతుకు చెందిన ఆవు ప్లాస్టిక్ వ్యర్థాలు తినడంతో కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైంది. సూడి ఆవు కావడంతో సదరు రైతు బయట ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు తీసుకొచ్చారు. క్లిష్టమైన పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆపరేషన్ చేసి ఆవు కడుపులో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, కేబుళ్లు, గుడ్డ పీలికలు, ఇతర వ్యర్థాలను బయటకు తీసినట్లు వైద్యుడు పెంటయ్య తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతం చేసిన సదరు వైద్యుడిని, సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# 21న వెయ్యి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం



ఈ-కబురు, బతుకమ్మ వేడుకల్లో రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ పాల్గొని తెలంగాణ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు వీహెచ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ సుజాత తదితరులతో కలిసి మంత్రి గురువారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఈ నెల 21 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం. 21న హనుమకొండ వెయ్యి స్తంభాల గుడి వద్ద ప్రారంభించి.. 22 నుంచి 30 వరకు రోజుకు 2 జిల్లాల్లో జరుపుతాం. 27 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో జరపడానికి ఏర్పాట్లు చేశాం. 28న ఎల్‌బీ స్టేడియంలో 63 అడుగుల బతుకమ్మతో, 10 వేల మందితో పెద్దఎత్తున నిర్వహిస్తాం. గిన్నిస్‌బుక్‌లో చేరేలా జరపాలని నిర్ణయించాం' అని జూపల్లి తెలిపారు.

# ఓట్ల దొంగలకు ఈసీ అండ




ఈకబురు, హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల దొంగలకు యథేచ్ఛగా సహకరిస్తోందని మండిపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్( సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరులను కాపాడుతున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూ నీ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో వ్యవస్థీకృతంగా ఓట్లను తొలగిస్తున్నారని ధ్వజమెత్తారు. గురువా రం ఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీని బహిర్గతం చేస్తూ తెరపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఓటర్ల జాబితా నుంచి తమ పేర్ల తొలగింపు కోసం దరఖాస్తు చేసినట్లుగా ఎన్నికల సంఘం చెబుతున్న వ్యక్తులు సైతం వేదికపైకి వచ్చారు. నిజానికి వారు ఎలాంటి దరఖాస్తు చేయలేదు. వారి పేరిట ఇంకెవరో దరఖాస్తు చేశారు. ఓట్ల చోరీపై తాను బయటపెట్టిన నిజాలు హైడ్రోజన్ బాంబు కాదని రాహుల్ వెల్లడించారు. త్వరలో నిజాలు బయటపెడతానని, బాంబు పేలుస్తానని అన్నారు. రాహుల్ ఏం మాట్లాడారంటే...

ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్‌తో...

''కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 6,018 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగింది. కాంగ్రెస్‌కు బలం ఉన్న పోలింగ్ బూత్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. అక్కడే ఓట్లను తొలగించేందుకు కుట్రలు సాగించారు. ఓట్లు అత్యధికంగా తొలగింపునకు గురైన టాప్-10 బూత్‌లు కాంగ్రెస్‌కు బలం ఉన్నవే. 2018లో ఈ పదింటిలో ఎనిమిది బూత్‌లను కాంగ్రెస్ గెలుచుకుంది. మహారాష్ట్రలోని రాజురా అసెంబ్లీ నియోజకవర్గంలో ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్ సాయంతో 6,850 మంది ఓటర్లను మోసపూరితంగా చేర్చారు. ఇదే సాఫ్ట్‌వేర్‌ను హరియాణా, ఉత్తరప్రదేశ్, బిహార్‌లోనూ ఉపయోగించారు. దానిపై మావద్ద ఆధారాలున్నాయి.

సీఐడీకి ఆధారాలివ్వడానికి భయమెందుకు?

కర్ణాటకలో ఓట్ల చోరీపై ఫిర్యాదు చేశాం. దీనిపై రాష్ట్ర సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కొన్ని ఆధారాలు ఇవ్వాలని అధికారులు 18 నెలల్లో ఎన్నికల సంఘానికి 18 లేఖలు రాస్తే ఇప్పటికీ స్పందించలేదు. ఎన్నికల సంఘం ఆధారాలు ఎందుకు ఇవ్వడం లేదు? ఆధారాలిస్తే ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నది ఎవరో తెలిసిపోతుంది కాబట్టి భయపడుతున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఇప్పటికైనా నోరువిప్పాలి. ఆయన సక్రమంగా విధులు నిర్వర్తించాలి. సీఐడీ దర్యాప్తును అడ్డుకొనే ప్రయత్నం చేయొద్దు. సీఐడీకి వారం రోజుల్లోగా ఆధారాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ఎన్నికల సంఘం సహకరిస్తున్నట్లేనని భావిస్తాం. ఓట్ల దొంగతనాన్ని ఇకనైనా ఆపాలని కోరుతున్నాం.

వ్యతిరేకుల ఓట్లే టార్గెట్

మన దేశంలో ఎన్నికలను ఎలా రిగ్గింగ్ చేస్తున్నారో కొన్ని రోజులుగా యువతకు తెలియజేస్తున్నా. అందులో ఈరోజు మరో మైలురాయి. ఓట్ల తొలగింపు అనేది అనుకోకుండా జరుగుతున్నది కాదు. దేశవ్యాప్తంగా వ్యతిరేకుల ఓట్లను ఒక పద్ధతి ప్రకారం టార్గెట్ చేస్తున్నారు. మైనార్టీలు, దళితుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారు. ఇందుకోసం సాఫ్ట్‌వేర్‌ను వాడుకోవడంతోపాటు తప్పుడు దర ఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్లను వాడుకుంటున్నారు. ప్రతిపక్షాలకు బలం ఉన్న ప్రాంతాల్లో లక్షలాది ఓట్లు గల్లంతవుతున్నాయి. ఓట్ల తొలగింపు కోసం దరఖాస్తును పూరించడం సాఫ్ట్‌వేర్‌తో సెకండ్లలోనే పూర్తయిపోతోంది. తెల్లవారుజామునే ఇది జరుగుతోంది. మరోవైపు నకిలీ వ్యక్తులు అసలైన ఓటర్ల ముసుగులో రంగ ప్రవేశం చేస్తున్నారు. తమ ఓట్లు తొలగించాలంటూ తప్పుడు పత్రాలతో దరఖాస్తులు సమరోపిస్తున్నారు. ఓట్ల చోరీపై మా దగ్గర 100 శాతం కచ్చితమైన ఆధారాలున్నాయి. నేను నా దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రేమిస్తున్నా. వాటిని కాపాడుకోవడానికి పోరాటం సాగిస్తా'' అని రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు.

ప్రజాస్వామ్యాన్ని ప్రజలే కాపాడుకోవాలి

దేశంలో రాజ్యాంగబద్ధ సంస్థలు వాటి విధులు సరిగ్గా నిర్వర్తించడం లేదు. అందుకే న్యాయ వ్యవస్థ సహా ఇతర విభాగాలు జోక్యం చేసుకోవాలి. పరిస్థితిని చక్కదిద్దాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరులను, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేవారిని కాపాడుతున్నారు. నేను ప్రతిపక్ష నేతను. ఈ విషయం మామూలుగా చెప్పడం లేదు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కొందరు హైజాక్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రజలే కాపాడుకోవాలి. నేను నిజాన్ని మాత్రమే చూపించగలను. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఖూనీ అవుతున్నాయని ప్రజలు అర్థం చేసుకున్నరోజు వాటిని కాపాడుకోవడానికి వారే నడుం బిగిస్తారు. అందుకు నేను పునాది వేస్తున్నా. ఈ ఉద్యమం కొనసాగుతుంది.

# సీఎం రేవంత్‌తో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ



ఈ-కబురు,హైదరాబాద్: భారత్‌లో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే 'చీవెనింగ్ స్కాలర్‌షిప్'ను కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి కోరగా.. అందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి ఆమె వివరించారు. యూకేలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం.. హైదరాబాద్ నుంచి అక్కడి వర్సిటీలను ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు.

# హిండెన్‌బర్గ్ ఆరోపణలు.. గౌతమ్ అదానీకి సెబీ క్లీన్‌చిట్



దిల్లీ: హిండెన్‌బర్గ్ ఆరోపణలపై ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ, ఆయన కంపెనీలకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ (SEBI) నుంచి క్లీన్‌చిట్ లభించింది. స్టాక్ అవకతవకలు, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందంటూ అమెరికా షార్ట్ సెల్లర్ చేసిన ఈ ఆరోపణల్లో నిజం లేదని సెబీ స్పష్టంచేసింది. అదానీ గ్రూప్ తన లిస్టెడ్ కంపెనీల్లోకి అక్రమంగా నిధులు మళ్లించిందనడానికి ఎలాంటి ఆధారాల్లేవని పేర్కొంది. ఈ మేరకు ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మ్యానిపులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలకు సంబంధించి గురువారం రెండు వేర్వేరు ఉత్తర్వులు వెలువరించింది.

అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు ఆ గ్రూప్‌నకు చెందిన ఇతర కంపెనీలపైనా హిండెన్‌బర్గ్ సంస్థ 2023 జనవరిలో తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ వంటి లిస్టెడ్ కంపెనీల్లో నిధుల మళ్లింపునకు అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను అదానీ గ్రూప్ వినియోగించిందని ఆరోపించింది. అదానీ గ్రూప్ కంపెనీలతో జరిగిన లావాదేవీల్లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ బోర్డు సభ్యుడు కమలేష్ సీ వార్ష్నే తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మదుపర్లను తప్పుదోవ పట్టించేలా ఎలాంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ స్పష్టంచేసింది. అదానీ గ్రూప్ సంస్థలు గానీ, ఎగ్జిక్యూటివ్‌లు గానీ ఎలాంటి తప్పూ చేయలేదని, జరిమానా విధించాల్సిన అవసరం లేదని తెలిపింది.

అప్పట్లో నిపుణుల కమిటీ

హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. సుమారు 150 బిలియన్ డాలర్ల విలువను కోల్పోయాయి. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందనడానికి ఆధారాల్లేవని ఇప్పటికే సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదిక స్పష్టం చేసింది. దీంతో భారీగా పతనమైన గ్రూప్ షేర్లు మళ్లీ కోలుకున్నాయి. తాజాగా సెబీ కూడా క్లీన్‌చిట్ అదానీ గ్రూప్‌నకు ఊరట కల్పించే అంశం. మరోవైపు ఇంతటి తీవ్ర ఆరోపణలు చేసిన హిండెన్‌బర్గ్ సంస్థ.. ఈ ఏడాది జనవరిలో తన కార్యకలాపాలు మూసివేయడం గమనార్హం.

వారు దేశానికి క్షమాపణ చెప్పాలి: అదానీ

సెబీ క్లీన్‌చిట్ ఇచ్చిన వేళ గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా స్పందించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలు అవాస్తవమని మరోసారి రుజువైందన్నారు. తాము ఎప్పటినుంచో ఇదే విషయం చెప్తున్నామన్నారు. ఈ కుట్రపూరిత నివేదిక కారణంగా పెట్టుబడిదారులు నష్టపోయినందుకు బాధగా ఉందన్నారు. తప్పుడు వాదనలు ప్రచారం చేసిన వారు దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జాతి నిర్మాణంలో తమ నిబద్ధత కొనసాగుతుందందన్నారు. తన పోస్ట్‌కు జాతీయ జెండాను జోడిస్తూ సత్యమేవ జయతే!, జైహింద్!! అని రాసుకొచ్చారు.

# పెట్టుబడులకు వెనకాడొద్దు



దిల్లీ: భారత కార్పొరేట్లు మరింతగా పెట్టుబడులు పెట్టడానికి, తమ సామర్థ్యాలను విస్తరించడానికి వెనకాడొద్దని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ప్రభుత్వ విధానాలు, సంస్కరణల నుంచి పూర్తి ప్రయోజనాలు పొందాలని కోరారు. యువకుల్లో నైపుణ్యం పెంచే విషయంలో ప్రభుత్వంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. త్వరగా, నేరుగా వారికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని ఆకాంక్షించారు. పరిశ్రమ నుంచి ఏం కోరుకుంటున్నారని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి ఈ విధంగా స్పందించారు. ఇటీవలి జీఎస్టీ సంస్కరణల ఫలితంగా ఆర్థిక వ్యవస్థలోకి రూ.2 లక్షల కోట్లు వస్తాయని మంత్రి పేర్కొన్నారు. గురువారమిక్కడ జరిగిన ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో మంత్రి నిర్మల, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. పరిశ్రమ కోసం సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, పన్ను సంబంధిత ప్రయోజనాలు కల్పించడంతో పాటు మరింత ఎఫ్‌డీఐకి తలుపులు తెరిచామని మంత్రి గుర్తుచేశారు.

# దుబాయ్ లాంటి దేశం..

## చాలా తక్కువ ఖర్చుతో వీసా



దుబాయ్ అంటే చాలా మంది భారతీయ పర్యాటకులకు ఇష్టమైన గమ్యస్థానం. అయితే దుబాయ్ కు ప్రత్యామ్నాయంగా బహ్రెయిన్ దేశాన్ని చూస్తారు. ఇక్కడి వాతావరణం నిశ్శబ్దంగా, నిర్మలంగా ఉంటుంది. మనామాలో శతాబ్దాల నాటి కోటల పక్కన మెరిసే గాజు టవర్లను చూడవచ్చు. ఉదయం పూట సూక్‌లో విక్రయించే ముత్యాలను బేరమాడి కొనుక్కోవచ్చు. మధ్యాహ్నం బీచ్ ఐలండ్‌లో సేద తీరవచ్చు. సూర్యాస్తమయం సమయంలో అరేబియన్ గల్ఫ్ మెరుపులను చూడవచ్చు. కుటుంబాలతో వచ్చినా, జంటగా వచ్చినా లేదా వ్యాపార పనుల మీద వచ్చినా ఇక్కడి అందాలను ఆస్వాదించవచ్చు.

బహ్రెయిన్‌కు వీసా అవసరమా?

అవును.. బహ్రెయిన్ సందర్శనకు వీసా అవసరం. భారతీయ పాస్ పోర్ట్ హోల్డర్లు వీసా లేకుండా బహ్రెయిన్‌లోకి ప్రవేశించలేరు. వీసా పొందడానికి రెండు ప్రధాన మార్గాలు ఉన్నాయి. అవి ఒకటి ఈవీసా (ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి). మరొకటి వీసా ఆన్ అరైవల్ (అర్హత ఉన్నట్లయితే విమానాశ్రయం వద్ద పొందవచ్చు). రెండింటికీ చెల్లుబాటు అయ్యే పాస్ పోర్ట్, రిటర్న్ ఫ్లైట్ టికెట్, తగినంత నిధులు ఉండాలి. అయితే ఈ వీసాలపై అక్కడ పనిచేసుకోవడానికి మాత్రం అనుమతి ఉండదు.

ఆన్ లైన్ వీసా ఫీజులు

2 వారాల సింగిల్ ఎంట్రీ — 10.000 బెహ్రెయినీ దినార్లు (రూ.2,336)

3 నెలల మల్టిపుల్ ఎంట్రీ — 17.000 బెహ్రెయినీ దినార్లు (రూ. 3,972)

1 సంవత్సరం మల్టిపుల్ ఎంట్రీ — 45.000 బెహ్రెయినీ దినార్లు (రూ. 10,515)

ఆన్ అరైవల్ వీసా ఫీజులు

2 వారాల సింగిల్ ఎంట్రీ 5.000 బెహ్రెయినీ దినార్లు (రూ. 1,168)

3 నెలల మల్టిపుల్ ఎంట్రీ — 12.000 బెహ్రెయినీ దినార్లు (రూ. 2,804)

ఈవీసాకు దరఖాస్తు ఇలా..

బహ్రెయిన్ అధికారిక వీసా పోర్టల్ (జాతీయత, పాస్ పోర్ట్ లు, నివాస వ్యవహారాలు)లో అర్హతను సరిచూసుకోండి

ఆన్ లైన్ దరఖాస్తును పూరించి పత్రాలను అప్ లోడ్ చేయండి. తగిన రుసుము చెల్లించండి.

ఆమోదం పొందాక కొన్ని రోజుల్లోనే ఈమెయిల్ ద్వారా అప్రూవల్ వస్తుంది.

వీసా ఆన్ అరైవల్

అన్ని పత్రాలతో బహ్రెయిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోండి.

వీసా కౌంటర్ వద్దకు వెళ్లి ఫీజు చెల్లించండి.

వేలిముద్రలు లేదా ఫోటో వంటి బయోమెట్రిక్ తనిఖీలు చేయించుకోండి.

కస్టమ్స్ క్లియర్ చేసి లగేజీని తీసుకోండి.

చాలా ఈవీసాలు 3 నుండి 5 రోజుల్లో ప్రాసెస్ చేస్తారు. ఆన్‌అరైవల్ వీసాలు మాత్రం అదే రోజు మంజూరు చేస్తారు.

బహ్రెయిన్ సందర్శించడానికి మంచి సమయం

బహ్రెయిన్ ఎడారి దేశం కాబట్టి ఇక్కడ సమయం ముఖ్యమైనది.

డిసెంబర్ నుండి మార్చి వరకు ఉత్తమ సీజన్. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

జూలై, ఆగస్టు నెలల్లో, ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు వెళ్లకపోవడం మంచిది.

రంజాన్, ఈద్ వ్యాపార సమయాలు హోటల్ రేట్లు, రెస్టారెంట్ షెడ్యూల్ ను ప్రభావితం చేస్తాయి. కాబట్టి తదనుగుణంగా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం.

# సవరించిన ధరల స్టిక్కర్లను అతికించడం స్వచ్ఛందమే

**ప్యాకింగ్ నిబంధనల సడలింపు**

దిల్లీ: జీఎస్టీ రేట్ల కోత ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో.. కంపెనీలకు ప్యాకేజింగ్, ధరల నిబంధనల పాటింపులో కార్పొరేట్ వ్యవహారాల శాఖ ఊరట ఇచ్చింది. సెప్టెంబరు 22కు ముందు తయారై, అమ్ముడుపోని వస్తువులపై జీఎస్టీకి అనుగుణంగా ధరల సవరణ స్టిక్కర్లను అతికించడం అనేది స్వచ్ఛందమేనని వినియోగదారు వ్యవహరాల విభాగం గురువారం తెలిపింది. సవరించిన ధరలతో స్కిక్కర్లను అతికించాలా? వద్దా? అనే నిర్ణయాన్ని తయారీదార్లు, ప్యాకర్‌లు, దిగుమతిదార్ల ఇష్టానికే వదిలేస్తున్నామని తెలిపింది. అయితే అసలైన ఎంఆర్‌పీ (గరిష్ఠ విక్రయ ధర) ప్యాకింగ్‌పై స్పష్టంగా కనిపించాలని పేర్కొంది. లీగల్ మెట్రోలజీ (ప్యాకేజ్డ్ కమొడిటీస్) నిబంధనలు 2011లోని 13వ నిబంధన కింద జారీ చేసిన సడలింపుల ప్రకారం.. సవరించిన ఎంఆర్‌పీలపై రెండు వార్తా పత్రికల్లో కంపెనీలు ప్రకటనలు ఇవ్వాల్సిన అవసరం లేదు. బదులుగా సవరించిన ధరల జాబితాను టోకు విక్రయదార్లకు, రిటెయిలర్లకు తయారీదార్లు, దిగుమతిదార్లు పంపించాలి. ఈ ధరల జాబితా ప్రతులను కేంద్ర, రాష్ట్రాల తూనికలు, కొలతల శాఖ అధికారులకూ అందజేయాలి. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయానికి ముందు ముద్రించిన ప్యాకేజింగ్ మెటీరియల్‌స్‌ను, 2026 మార్చి 31 వరకు.. లేదంటే సరకు అమ్ముడుపోయే వరకు ఏది ముందయితే అప్పటివరకు వాడుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ ప్యాకేజింగ్‌లపై ముద్రించిన పాత ఎంఆర్‌పీలను స్టాంపింగ్, స్టిక్కర్లు, ముద్రణ ద్వారా కంపెనీలు సరిచేయాల్సి ఉంటుంది. అయితే తప్పనిసరికాదు. కానీ తగ్గింపు ధరల్లోనే ఉత్పత్తులను విక్రయించాలి.




# ఈపీఎఫ్ సేవలన్నింటికీ ఇక సింగిల్ లాగిన్





దిల్లీ: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ ) కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. మెంబర్ పోర్టల్‌లోనే పీఎఫ్ లావాదేవీలను తెలుసుకునేలా పాస్‌బుక్ లై పేరుతో కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. పాస్‌బుక్ కోసం ప్రత్యేకంగా లాగిన్ అయ్యే అవసరాన్ని తగ్గించింది. ఇకపై సింగిల్ లాగిన్‌తోనే ఈపీఎఫ్‌ఓకు సంబంధించిన అన్ని సేవలూ, పీఎఫ్ ఖాతా వివరాలు తెలుసుకోవచ్చని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు.ఈపీఎఫ్ సేవలకు సంబంధించిన సేవల కోసం ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌ను తెరవాల్సి ఉంటుంది. ఈపీఎఫ్ ఖాతా బ్యాలెన్స్, లావాదేవీలు, విత్‌డ్రాలు వంటివి తెలుసుకోవాలంటే ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్ ఓపెన్ చేయాల్సిందే. ఇకపై ఆ అవసరం లేకుండా ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లోనే పాస్‌బుక్ లైట్ పేరిట కొత్త సేవలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి వివరించారు. ఇందులో పీఎఫ్ కాంట్రిబ్యూషన్, విత్‌డ్రా, బ్యాలెన్స్ వంటి వివరాలు తెలుసుకోవచ్చు. సమగ్ర వివరాలు, గ్రాఫిక్స్‌తో కూడిన సమాచారం కావాలంటే పాస్‌బుక్ పోర్టల్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల యూజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగవ్వడంతో పాటు సింగిల్ లాగిన్‌తోనే ముఖ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

మెంబర్ పోర్టల్‌లో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్

పీఎఫ్ సేవల్లో మరింత పారదర్శకత తీసుకురావడంలో భాగంగా అనెక్సర్-K (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్) ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎవరైనా ఉద్యోగం మారినప్పుడు వారి పీఎఫ్ ఖాతాలు వేరే పీఎఫ్ కార్యాలయానికి బదిలీ అవుతాయి. ఈ క్రమంలోనే పాత పీఎఫ్ కార్యాలయం నుంచి కొత్త కార్యాలయానికి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ వెళుతుంది. ఇప్పటి వరకు ఈ సర్టిఫికెట్ కేవలం పీఎఫ్ కార్యాలయాల్లో మాత్రమే అందుబాటులో ఉంటోంది. సభ్యులు అడిగినప్పుడు మాత్రమే అందజేస్తున్నారు. ఇకపై మెంబర్ పోర్టల్‌లో పీడీఎఫ్ ఫార్మాట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. దీనివల్ల పీఎఫ్ బదిలీ సమాచారం తెలుసుకోవడంతో పాటు పీఎఫ్ బ్యాలెన్స్, సర్వీసు వివరాలు సరిగా అప్‌డేట్ అయ్యాయో లేదో సభ్యులు చెక్ చేసుకోవచ్చు. ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (EPS) ప్రయోజనాలు అందుకునే సందర్భంలో డిజిటల్ రికార్డుగానూ ఇది ఉపయోగపడుతుంది.

సెటిల్‌మెంట్‌లు మరింత వేగంగా

ప్రస్తుతం పీఎఫ్ ట్రాన్స్‌ఫర్లు, సెటిల్‌మెంట్లు, అడ్వాన్సులు, రిఫండ్ వంటి సేవలకు ఆర్పీఎఫ్‌సీ/ ఆఫీసర్-ఇన్-ఛార్జి స్థాయి అధికారుల ఆమోదం తప్పనిసరి. ఈ విషయంలో కీలక మార్పు చేసింది. ఆ బాధ్యతలను అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్, సబార్డినేట్ స్థాయి ఉద్యోగులకు బదిలీ చేసింది. దీని వల్ల వేగంగా సెటిల్‌మెంట్లు పూర్తవుతాయని, ప్రాసెసింగ్ సమయం గణనీయంగా తగ్గుతుందని మంత్రి వివరించారు.



# కల్కి' ప్రాజెక్ట్ నుంచి దీపిక ఔట్.. అసలు సమస్య అదేనా?

కల్కి 2898 ఏడీ' ప్రాజెక్ట్ నుంచి దీపిక పదుకొణె ఔట్. ఉదయం నుంచి సామాజిక మాధ్యమాల వేదికగా ట్రెండ్ అవుతున్న హాట్ టాపిక్. వైజయంతీ మూవీస్ బ్యానర్ అంటే భారీ బడ్జెట్ చిత్రాలకు పెట్టింది పేరు. ఆలస్యమైనా మంచి చిత్రాన్ని అందించాలని తపన పడే నిర్మాతల్లో అశ్వనీదత్ ముందుంటారు. అలాంటి బ్యానర్‌పై వచ్చిన 'కల్కి' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ క్రమంలో ఇకపై ప్రాజెక్ట్‌లో దీపిక భాగం కాబోరంటూ వచ్చిన ప్రకటన సర్వత్రా చర్చనీయాంశమైంది.

చిరుని రాఘవేంద్రరావు ఏమని పిలిచేవారంటే!

ప్రస్తుతం బాలీవుడ్‌లో నడుస్తున్న చర్చ ఏంటంటే.. దీపిక తన పారితోషికాన్ని 25శాతం పెంచారని, తనతో పాటు వచ్చే సిబ్బందికి కూడా ఫైవ్‌స్టార్ సదుపాయాలు కల్పించాలని కోరారని టాక్. ఇవేకాదు, షూటింగ్‌కు రోజుకు 7 గంటలు మాత్రమే హాజరవుతానని కండీషన్ పెట్టారట. ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కాదు, కానీ, వైజయంతీ మూవీస్ పెట్టిన పోస్టులో ఒకే ఒక పదం మాత్రం హైలైట్ అవుతోంది. అదే నిబద్ధత. ఎందుకంటే పారితోషికం, ఇతర సౌకర్యాలు కల్పించడం, లేదా దీపికతో చర్చలు జరిపి ఆమె సిబ్బందిని పరిమితం చేయటం చిత్ర నిర్మాణ సంస్థకు పెద్ద కష్టం కాకపోవచ్చు. కానీ, ఇలాంటి విజువల్ వండర్స్ తీర్చిదిద్దడానికి నెలల సమయం పడుతుంది. ఈ క్రమంలో సినిమా మేకింగ్‌పై అనేక అంశాలు ప్రభావితం చూపిస్తాయి. ఈ ప్రాజెక్ట్‌లో ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్ సహా పలువురు అగ్ర తారలు భాగం అయ్యారు. దీపికలాగే ఇతర తారాగణం వరుసగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. వీరి కాంబినేషన్ సీన్స్ తీసేటప్పుడు పరిమితి పనిగంటలు మేకింగ్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది సినిమా చిత్రీకరణ సమయాన్ని పెంచడంతో పాటు, బడ్జెట్ అదుపు తప్పిపోవడానికి కారణమవుతుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, దీపికను తప్పించి ఉంటారని తెలుస్తోంది.

సంచలమైన సందీప్ వంగా పోస్ట్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'స్పిరిట్'. ఇప్పటికే షూటింగ్ మొదలు కావాల్సి ఉండగా, అనేక కారణాలతో ఆలస్యమవుతూ వస్తోంది. అయితే, ప్రీప్రొడక్షన్ పనులు మాత్రం వేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలోనూ కథానాయికగా దీపికను ఎంపిక చేసుకున్నారు. కానీ, ఆమె స్థానంలో త్రిప్తి డిమ్రీ వచ్చి చేరింది. అప్పుడు దీపిక పేరు ప్రస్తావన లేకుండానే సందీప్ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. కొంతమంది దీపికకు, మరికొందరు సందీప్‌గా మద్దతుగా నిలిచారు.

ఆ స్థానాన్ని భర్తీ చేసేదెవరు?

'కల్కి'లో దీపిక సుమతిగా నటించింది. రెండో భాగంలోనూ ఆమెకు పాత్రకు మంచి ప్రాధాన్యం ఉంది. ఎందుకంటే ఆమె గర్భంలో పెరుగుతున్న శిశువు చుట్టూనే కథ నడుస్తోంది. ఆమెకు, కడుపులోని బిడ్డకు రక్షకులుగా ఇటు భైరవ (ప్రభాస్)తో పాటు అటు అశ్వత్థామ (అమితాబ్) సర్వశక్తులు ఒడ్డారు. 'జగన్నాథ రథ చక్రాలు వస్తున్నాయ్' అంటూ 'పార్ట్2'పై సుప్రీం యాస్కిన్‌గా నటించిన కమల్‌హాసన్ హైప్ తీసుకొచ్చారు. అందుకు తగినట్లుగానే కథ, కథనాలను తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో సినిమాకు అత్యంత కీలక పాత్రధారి అయిన దీపికను తప్పించడంతో ఆమె స్థానంలో కొత్త వారిని తీసుకుంటారా? లేదా కథలో మార్పులు చేస్తారా? అన్నది ఆసక్తికరం. ఈ ఏడాది చివరి నుంచి 'కల్కి2' (kalki 2898 ad part 2) షూటింగ్ ప్రారంభం కానుంది.



## పీరియాడిక్ డ్రామాలో?



కథానాయకుడు నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్'తో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. 'దసరా' విజయం తర్వాత వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ రెండో చిత్రం.. వచ్చే ఏడాది తెరపైకి రానుంది. దీని తర్వాత నాని - సుజీత్ కాంబోలో ఓ కొత్త సినిమా మొదలు కానుంది. అయితే ఈలోగానే మరో కొత్త కలయిక కూడా కుదిరినట్లు తెలుస్తోంది. 'హాయ్ నాన్న' చిత్రంతో వెండితెరకు పరిచయమైన దర్శకుడు శౌర్యువ్ మరోసారి నానితో కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఇది వీళ్ల గత సినిమాకి పూర్తి భిన్నంగా.. పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో ఉండనుందని తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌ను వచ్చే ఏడాది ఆరంభంలో ప్రకటించే అవకాశముంది. సుజీత్ చిత్రం పూర్తి కాగానే సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.

## లిటిల్‌హార్ట్స్ విజయం ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది!





''విజయం ఎవరు సాధించినా సరే... అది సమాజంలో ఉత్పాదకతని పెంచే మంచి విషయం. మనం కూడా ఇలాంటి ప్రయత్నం చేయొచ్చు, విజయం సాధించొచ్చనే స్ఫూర్తిని రగిలిస్తుంది. అలా ఎంతోమంది కొత్తవాళ్లకు 'లిటిల్‌హార్ట్స్' స్ఫూర్తినిస్తోంది'' అన్నారు ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ. ఆయన ముఖ్య అతిథిగా గురువారం రాత్రి హైదరాబాద్‌లో 'లిటిల్‌హార్ట్స్' విజయోత్సవం జరిగింది. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ పతాకంపై సాయిమార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. మౌళి తనూజ్, శివానీ నాగారం జంటగా నటించారు. ఆదిత్యహాసన్ నిర్మాత. బన్నీ వాస్, వంశీ నందిపాటి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఈ చిత్రం ఘన విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా జరిగిన వేడుకలో విజయ్‌తో పాటు, నిర్మాతలు అల్లు అరవింద్, బండ్ల గణేశ్ పాల్గొన్నారు. కథానాయకుడు మౌళి తనూజ్ మాట్లాడుతూ ''నేను ఆరాధించిన ప్రముఖులంతా నా గురించి మాట్లాడుతున్నారు. నేనెప్పుడూ కలవను అనుకున్నవాళ్లంతా నన్ను పిలిచి కలువు అంటున్నారు. ప్రేక్షకుల చూపుతున్న ప్రేమ గురించి మాటల్లో చెప్పలేను. విజయ్ దేవరకొండ అన్న నాకు సొంత సోదరుడిలా అండగా నిలిచారు. బండ్ల గణేశ్ అన్న సహకారం మరిచిపోలేనిది. సాయి మార్తాండ్ నాకు ఎంత బాగా కథ చెప్పాడో, సినిమాని అంతే బాగా తీశాడు. సామాజిక మాధ్యమాల్లో అందరూ నువ్వు గెలిస్తే, మేం గెలిచినట్టుందని అంటున్నారు. సినిమా విజయవంతమైతే మా అమ్మానాన్నల్ని అమెరికాకి తీసుకెళదామనుకున్నా. అమెరికా ప్రయాణం ఖరారైంది. తొలి రోజు నుంచే ఈ సినిమాని ఆదరించి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందించార''ంటూ ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పారు. నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ ''ఏడెనిమిదేళ్ల తర్వాత నాకు కిక్కనిచ్చిన సినిమా 'లిటిల్‌హార్ట్స్'. దీనికి ముందు మౌళి పోస్టర్ కూడా చూడలేదు. కథతో సినిమా తీస్తే హిట్ అవుతుంది తప్ప, బడ్జెట్‌తో కాదని ఈ సినిమా నిరూపించింది. చిన్న సినిమా చూడరండీ అనుకునే ఈ రోజుల్లో యావత్ తెలుగు ప్రేక్షకులందరికీ థియేటర్‌కి వెళ్లేలా చేయడంతోపాటు, సినిమా అంటే ఇది కదా అనిపించింది. ప్రతి తండ్రీ, కొడుకుకీ మధ్య ఉన్న కెమిస్ట్రీని అద్భుతంగా ఆవిష్కరించిందీ చిత్రం. ఇలాంటి సినిమాలు ఏడాదికి 12 వస్తే పరిశ్రమ చల్లగా ఉంటుంది. జనాల్ని థియేటర్‌కి తీసుకొచ్చే సినిమా ఇది. ఈటీవీ, ఈటీవీ విన్, ఉషాకిరణ్ మూవీస్‌ని రామోజీరావు ఏ మూహూర్తాన స్థాపించారో కానీ, ఎంతో ప్రతిభని, గొప్ప నటుల్ని అందించాయి ఆ సంస్థలు. ఎంతోమందికి జీవనోపాధి కల్పించిన రామోజీరావుకు శిరస్సు వంచి నమస్కారాలు చేస్తున్నా'' అన్నారు. బన్నీ వాస్ మాట్లాడుతూ ''అల్లు అర్జున్ చాలా ఏళ్ల తర్వాత ఒక థియేటర్‌కి వచ్చి ఈ సినిమాని చూశారు. ఎంతో మెచ్చుకుని ఈ సినిమా గురించి ట్వీట్ చేశారు. అందుకు కృతజ్ఞతలు. ఈటీవీ విన్, మౌళి, సాయిమార్తాండ్‌తో పాటు ఈ బృందం అందరికీ అభినందనలు. ఇలాంటి సినిమా చేసిన బృందాన్ని, యువతరాన్ని ప్రోత్సహించేందుకు వచ్చిన విజయ్ దేవరకొండకు కృతజ్ఞతలు. గీతా ఆర్ట్స్‌లో మళ్లీ 'గీత గోవిందం' మించిన సినిమా చేస్తాం'' అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ ''ఈ వేడుకకి రావడానికి ముఖ్య కారణం బన్నీ వాస్, వంశీ నందిపాటి. వాళ్లకు విజయం దక్కడం ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమా చేసిన బృందాన్ని ప్రోత్సహించేందుకు వచ్చిన విజయ్‌ని మెచ్చుకోవాలి. ఈ సందడి చూస్తుంటే టీనేజర్ల కోసం మళ్లీ ఓ కథ రాయించి, సినిమాని నిర్మించాలనిపిస్తుంది'' అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ''గెలుపు సంబరాల్లో భాగం కావాలనే ఈ వేడుకకి వచ్చా. నాకు ఈ సినిమాకి సంబంధించిన ప్రతి విషయం నా తమ్ముడు ఆనంద్ నుంచి తెలిసేది. వీళ్లందరినీ చూడగానే ప్రత్యేకమైన అనుబంధం పెరిగింది. ఈ సినిమా బాగుండాలని కోరుకున్నా. విజయం సాధించిన వీళ్లందరి కళ్లల్లో కనిపించిన ఆనందం చూస్తున్నప్పుడు ఎంతో తృప్తినిచ్చింది. ఎవరి అండ లేకుండా వాళ్లని వాళ్లు నమ్మి స్నేహితులంతా కలిసి చేసిన సినిమా ఇది. ఈ విజయం ఎంతో కీలకమైనది. ఈ విజయంతో ఇందులోని ప్రతి ఒక్కరి జీవితాలు మారిపోతాయి. వాళ్లతోపాటు పక్కనున్న ఇంకో పది ఇరవై మంది జీవితాలు కూడా మారిపోతాయి. మౌళి తదుపరి సినిమా కోసం ఎదురు చూస్తుంటా. ఈ బృందం మరిన్ని విజయవంతమైన సినిమాలు చేయాలని కోరుకుంటున్నా'' అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొంది.

## ట్రైలర్‌కు రెడీ!





ఈసారి దీపావళి మోత దసరా కంటే ముందే వినిపించాలని ఫిక్స్ అయినట్టున్నారు పవన్‌కల్యాణ్. ఇక్కడ చేతిలో గన్నులు చూస్తుంటే అదే ఖాయం అనిపిస్తోంది. 'నెత్తురు మరిగిన హంగ్రీ చీతా... శత్రువును ఎంచితే మొదలు వేట... చూపుగాని విసిరితే ఓర కంట... డెత్ కోట కన్ఫమ్ అంట...' అంటూ తెరపై 'ఓజీ' విజృంభణ ఎలా ఉంటుందో ఇప్పటికే పాటతో చెప్పకనే చెప్పిన చిత్రబృందం, ఇక ట్రైలర్‌తో అభిమానుల్ని మరింతగా ఊరించేందుకు సిద్ధమైంది. ఈ నెల 21న 'ఓజీ' ట్రైలర్‌ని విడుదల చేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా... సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓజీ'. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హాష్మీ ముఖ్య భూమిక పోషించారు. డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. ఈ నెల 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ఊపందుకొన్నాయి. అందులో భాగంగానే ట్రైలర్‌ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్ పోషించిన సత్య దాదా పాత్ర లుక్‌నీ విడుదల చేశారు. ఓజాస్ గంభీర పాత్రలో పవన్‌కల్యాణ్ తెరపై సందడి చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ స్వరకర్త.

## ఆంధ్ర కింగ్ వచ్చాడు



త్వరలో 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఉపేంద్ర ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. దీంట్లో తను టైటిల్‌కి తగ్గట్లుగా ఆంధ్ర కింగ్ అనే సూపర్‌స్టార్ పాత్రలో కనువిందు చేయనున్నారు. ఆయన వీరాభిమానిగా సాగర్ పాత్రలో రామ్ అలరించనున్నారు. ఇది ఒక అభిమాని బయోపిక్‌గా ఉండనుందని.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా నవంబరు 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: వివేక్ - మెర్విన్, ఛాయాగ్రహణం: సిద్ధార్థ నుని.

## 'వృషభ' ప్రపంచానికి స్వాగతం



ఈ మధ్య కాలంలో 'తుడరుమ్'లో ట్యాక్సీ డ్రైవర్‌గా.. 'హృదయపూర్వం' చిత్రంలో ప్రేమికుడిగా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు హీరో మోహన్‌లాల్. ఇప్పుడాయన యోధుడిగా తెరపై సాహసాలు చేయడానికి సిద్ధమయ్యారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'వృషభ'. నంద కిశోర్ దర్శకుడు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "వృషభ' ప్రపంచానికి స్వాగతం" అనే వ్యాఖ్యను జోడించింది. ఉత్కంఠభరితంగా సాగుతున్న ఈ టీజర్‌లో యుద్ధభూమిలో కత్తి చేతపట్టి మోహన్‌లాల్ చేస్తున్న సాహసాలు ఆకట్టుకుంటున్నాయి. తండ్రీ కొడుకుల మధ్య భావోద్వేగపూరిత పోరాటంగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. రాగిణి ద్వివేది, నేహా సక్సేనా తదితరులు నటిస్తున్నారు. శోభా కపూర్, ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దీపావళి సందర్భంగా రాబోతుంది.

# నీరజ్‌కు ఈసారి నిరాశే




### ప్రపంచ అథ్లెటిక్స్‌లో ఎనిమిదో స్థానంతో సరి
### సచిన్ యాదవ్‌కు నాలుగో స్థానం

**అతడు మళ్లీ స్వర్ణం సాధిస్తాడని అభిమానులు అనుకున్నారు. అతడి స్థాయికి కనీసం రజతమైనా సొంతం చేసుకుంటాడని భావించారు. కానీ భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ప్రపంచ అథ్లెటిక్స్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్.. ఎనిమిదో స్థానంలో నిలిచాడు. సచిన్ యాదవ్‌తో నాలుగో స్థానంతో ఆకట్టుకున్నాడు.**

టోక్యో: భారీ అంచనాలతో ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ బరిలోకి దిగిన నీరజ్ చోప్రా విఫలమయ్యాడు. ఊహించని విధంగా ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నీరజ్ అత్యుత్తమంగా జావెలిన్‌ను 84.03 మీటర్ల దూరం మాత్రమే విసరగలిగాడు. టోక్యో ఒలింపిక్స్ తర్వాత పోటీపడ్డ ప్రతి ఈవెంట్లోనూ పోడియం ఫినిష్ చేసిన నీరజ్‌కు ఇది దిగ్భ్రాంతికర ఫలితమే. 2022లో ప్రపంచ అథ్లెటిక్స్‌లో రజతం గెలిచిన అతడు.. 2023లో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. మేలో తొలిసారి 90 మీటర్ల మార్క్ (90.23మీ త్రో)ను అందుకోవడంతో అతడిపై అంచనాలు మరింత పెరిగాయి.

అయితే నిలకడకు మారు పేరైన నీరజ్ ఈసారి నిరాశాజనక ప్రదర్శన చేశాడు. కనీసం 85 మీటర్ల మార్క్ దాటలేకపోయాడు. 83.65మీ త్రోతో మొదలెట్టిన అతడు.. రెండో ప్రయత్నంలో 84.03మీ విసిరాడు. మూడోసారి ఫౌల్ చేశాడు. నీరజ్ తన నాలుగో ప్రయత్నంలో విసిరింది 82.86 మీటర్లు మాత్రమే. అయిదో త్రోలో ఫౌల్ చేసి అతడు పోటీ నుంచి నిష్క్రమించాడు. మరో భారత ఆటగాడు సచిన్ యాదవ్ మాత్రం మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతడు అత్యుత్తమంగా 86.27 మీటర్ల త్రో చేశాడు. ఇది సచిన్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన. 88.16మీ త్రోతో ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన కెశోర్న్ వాల్కట్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా, 87.38మీ) రజతం, కర్టిస్ థాంప్సన్ (అమెరికా, 86.67మీ) కాంస్యం గెలుచుకున్నారు. నీరజ్‌కు గట్టి పోటీదారుడిగా భావించిన పాకిస్థాన్ ఆటగాడు అర్షద్ నదీమ్ (82.75మీ) పదో స్థానంతో ముగించాడు.

**ముగిసిన జైత్రయాత్ర**

ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ కంటే ముందు తాను పోటీపడ్డ 33 ఈవెంట్లలోనూ నీరజ్ టాప్3లో నిలవడం విశేషం. అతడు చివరగా 2018 సెప్టెంబరులో ఒస్ట్రావాలో జరిగిన ఐఏఏఎఫ్ కాంటినెంటల్ కప్‌లో టాప్3 బయట నిలిచాడు. అప్పుడు అతడు ఆరో స్థానంతో ముగించాడు. 2021 జూన్ తర్వాత అన్నీ (24 ఈవెంట్లు) టాప్2 ప్రదర్శనలే. తాను ఒలింపిక్ స్వర్ణం సాధించిన టోక్యోలోనే నీరజ్ జైత్రయాత్ర ముగిసింది. 2566 రోజుల తర్వాత అతడు టాప్3 ప్రదర్శన చేయలేకపోయాడు.

"టోక్యోకు రావడానికి ముందు నేను కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా. రెండు వారాల కింద చెక్ రిపబ్లిక్‌లో సాధన చేస్తుండగా వెన్నునొప్పి వచ్చింది. కొందరికి ఈ విషయం తెలుసు. అయినా ప్రపంచ అథ్లెటిక్స్‌లో మంచి ప్రదర్శన చేయగలనని అనుకున్నా. కానీ జావెలిన్ చాలా కఠినమైన ఆట. శారీరకంగా సరిగా లేకపోతే కథ ముగిసినట్లే"


**నీరజ్ చోప్రా**

## జైపూర్ జోరు



జైపూర్: ప్రొ కబడ్డీలో జైపూర్ పింక్ పాంథర్స్ జోరు కొనసాగుతోంది. నితిన్ కుమార్ (13 పాయింట్లు), అలీ సమది (12) సూపర్-10లు నమోదు చేయడంతో గురువారం జైపూర్ 45-41తో బెంగాల్ వారియర్జ్‌ను ఓడించింది. బెంగాల్ తరఫున దేవాంక్ దలాల్ (16) ఒంటరి పోరాటం చేశాడు. ప్రథమార్ధం ముగిసే సరికి 24-18తో ఆధిక్యంలో నిలిచిన జైపూర్ ఆఖరి వరకు పట్టు వదల్లేదు. ఈ విజయంతో ఆ జట్టు 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. పుణెరి పల్టాన్ (12), దబాంగ్ దిల్లీ (12) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మరో మ్యాచ్‌లో పుణెరి 40-22తో యు ముంబాను ఓడించింది

## క్వార్టర్స్‌లో సింధు



షెన్‌జెన్ (చైనా): చైనా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. గురువారం మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-15, 21-15తో ఆరో సీడ్ పోర్న్‌పావీ చోచువాంగ్ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. 41 నిమిషాల్లో ప్రత్యర్థిని చిత్తుచేసిన సింధు. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ 21-13, 21-12తో సియాంగ్ చ్యూ- వాంగ్ లిన్ (చైనీస్ తైపీ) జంటపై గెలుపొందింది. రెట్టించిన ఉత్సాహంతో ఆడిన భారత జోడీ కేవలం 32 నిమిషాల్లోనే ప్రత్యర్థి జంట ఆటకట్టించింది

## పసికూనతో సమరం



**నేడు ఒమన్‌తో భారత్ ఢీ**

దుబాయ్: అన్ని విభాగాల్లోనూ దుర్భేద్యంగా కనిపిస్తోంది. సూపర్ ఫామ్ ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా ఆసియాకప్‌లో తన చివరి గ్రూప్ మ్యాచ్‌కు సిద్ధమైంది. శుక్రవారం పసికూన ఒమన్‌ను ఢీకొట్టనుంది. ఆదివారం పాకిస్థాన్‌తో పోరు నేపథ్యంలో సూర్యకుమార్ బృందానికి ఈ మ్యాచ్ ప్రాక్టీస్‌లా ఉపయోగపడనుంది. ఏకపక్షంగా సాగిన తొలి రెండు మ్యాచ్‌ల్లో యూఏఈ, పాకిస్థాన్‌లపై టీమ్‌ఇండియా ఘనవిజయాలు సాధించిన సంగతి తెలిసిందే. రెండు సార్లూ లక్ష్యాలను అలవోకగా ఛేదించింది. ఈ నేపథ్యంలో తన బ్యాటర్లకు తగినంత బ్యాటింగ్ ప్రాక్టీస్ కల్పించడం కోసం ఈ మ్యాచ్‌లో భారత్ మొదట బ్యాటింగ్ చేయడానికే మొగ్గుచూపనుంది. ఒమన్ ముందు బ్యాటింగ్ చేస్తే మాత్రం మ్యాచ్ చాలా త్వరగా ముగియడం ఖాయం. అంత బలంగా ఉంది భారత బౌలింగ్ విభాగం. ఈ మ్యాచ్‌లో ఫాస్ట్‌బౌలర్ బుమ్రాకు భారత్ విశ్రాంతినిచ్చే అవకాశముంది. అబుధాబి పిచ్ నుంచి స్పిన్నర్లకు పెద్దగా సహకారం లభించకపోవచ్చు. కుల్‌దీప్, వరుణ్‌లలో ఒకరికే అవకాశం దక్కొచ్చు. అర్ష్‌దీప్‌తో పాటు హర్షిత్ రాణా కూడా తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. ఒమన్ ఇప్పటికే సూపర్-4కు దూరమైంది.

# సూపర్4కు శ్రీలంక



**ఓటమితో అఫ్గానిస్థాన్ ఔట్**
**బంగ్లాదేశ్ ముందంజ**

అబుధాబి: శ్రీలంక జట్టు ఆసియాకప్ సూపర్-4కు దూసుకెళ్లింది. కుశాల్ మెండిస్ (74 నాటౌట్; 52 బంతుల్లో 10×4) చెలరేగడంతో గురువారం ఆ జట్టు 6 వికెట్ల తేడాతో అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన లంక.. గ్రూప్-బిలో అగ్రస్థానంలో నిలిచింది. లంక గెలుపుతో బంగ్లాదేశ్ (2 విజయాలు) రెండో స్థానంతో సూపర్-4లో ప్రవేశించింది. శ్రీలంకపై గెలిస్తే అఫ్గానిస్థాన్ (1 విజయం) ముందంజ వేసేది. ఆ జట్టుకు మెరుగైన రన్‌రేట్ ఉంది.శ్రీలంకతో పోరులో నబి (60; 22 బంతుల్లో 3×4, 6×6) విరుచుకుపడడంతో మొదట అఫ్గానిస్థాన్ 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. నువాన్ తుషార (4/18) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గాన్ పరుగుల కోసం కష్టపడింది. 18వ ఓవర్లో రషీద్ (24) ఏడో వికెట్‌గా వెనుదిరిగేటప్పటికి స్కోరు 114 మాత్రమే. కానీ ఆఖర్లో నబి విధ్వంసం సృష్టించాడు. 19వ ఓవర్లో (చమీర) వరుసగా మూడు ఫోర్లు కొట్టిన అతడు.. ఎడమచేతి వాటం స్పిన్నర్ వెల్లలాగె వేసిన ఆఖరి ఓవర్లో వరుసగా అయిదు సిక్స్‌లు బాది అఫ్గాన్‌కు ఊహించని స్కోరును అందించాడు. కుశాల్ మెండిస్‌తో పాటు కుశాల్ పెరీరా (28), కమిందు మెండిస్ (26 నాటౌట్) రాణించడంతో లక్ష్యాన్ని శ్రీలంక 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# పాకిస్థాన్‌పై ఐసీసీ చర్యలు?




దుబాయ్: యూఏఈతో ఆసియాకప్ మ్యాచ్ సందర్భంగా అనేక నిబంధనలు ఉల్లంఘించినందుకు పాకిస్థాన్‌పై చర్యలు తీసుకునే అంశాన్ని ఐసీసీ పరిశీలిస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కు ఓ ఈమెయిల్ చేసింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న తమ డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించడంపై పాకిస్థాన్ నిరసనకు దిగడంతో బుధవారం యూఏఈతో మ్యాచ్ గంట ఆలస్యంగా మొదలైన సంగతి తెలిసిందే. పైక్రాఫ్ట్, పాకిస్థాన్ కోచ్ హెసన్, కెప్టెన్ సల్మాన్ అఘాల మధ్య సమావేశాన్ని ఆ జట్టు మేనేజర్ వీడియో తీయడంపై ఐసీసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాంటి సమావేశాలకు మీడియా మేనేజర్‌కు అనుమతి లేదని స్పష్టం చేసింది. పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పాడని పీసీబీ పేర్కొనడాన్ని కూడా ఐసీసీ తప్పు పట్టింది.

# అంతిమ్ కంచు పట్టు

జాగ్రెబ్: ఆశించినట్టుగా స్వర్ణం దక్కలేదు.. కానీ భారత యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ పతకం మాత్రం వదల్లేదు. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 53 కిలోల విభాగంలో గురువారం కాంస్యం సొంతం చేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదే. వినేశ్ ఫొగాట్ తర్వాత ప్రపంచ రెజ్లింగ్‌లో రెండు పతకాలు నెగ్గిన భారత మహిళా రెజ్లర్‌గా అంతిమ్ రికార్డు సాధించింది. 2023లోనూ ఆమె కాంస్యం గెలుచుకుంది. సెమీస్‌లో ఓడి కాంస్యం కోసం బరిలో దిగిన 21 ఏళ్ల అంతిమ్ 91తో అండర్23 ప్రపంచ ఛాంపియన్ ఎమ్మా జోనా (స్వీడన్)ను చిత్తు చేసింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఆమె.. తొలి రౌండ్ ఆఖర్లో ప్రత్యర్థిని కిందకు పడేసి 30 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో రౌండ్లో ప్రత్యర్థి వరుస దాడులు చేసినా సమర్థంగా తిప్పికొట్టింది. మరో టేక్ డౌన్‌తో 50 ఆధిక్యంలోకి వెళ్లిన అంతిమ్.. ఆఖర్లో వరుసగా నాలుగు పాయింట్లతో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లింది. గ్రీకో రోమన్‌లో గురువారం బరిలో దిగిన నలుగురు భారత రెజ్లర్లు విఫలమయ్యారు.

**భారత రెజ్లర్లు విఫలం**

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రీకో రోమన్ రెజ్లర్ల వైఫల్యం కొనసాగుతోంది. గురువారం జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ భారత్‌కు చుక్కెదురైంది. 55 కేజీల విభాగంలో అనిల్ మోర్ పోరాటం కేవలం 13 సెకన్లలోనే ముగియడం గమనార్హం. ప్రపంచ నంబర్‌వన్ ఎల్దానిజ్ అజీజ్లి (అజర్‌బైజాన్) చేతిలో అనిల్ చిత్తుగా ఓడాడు. 77 కేజీలలో నావో కుసాక (జపాన్) చేతిలో అమన్ పరాజయం చవిచూశాడు. 82 కేజీలలో రాహుల్ 17తో ఆల్మిర్ తొలెబయేవ్ (కజకిస్థాన్) చేతిలో, 130 కిలోల విభాగంలో సోను 08తో మార్కో కొసెవిక్ (క్రొయేషియా) చేతిలో ఓడారు.

